

విజయవాడలో మంత్రి నారా లోకేష్‌ను శనివారం కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, కడప పార్లమెంటు ఉపాధ్యక్షులు ఆర్.శ్రీనివాసరెడ్డి, కుమారుడు శ్రవణ్‌రాజ్‌రెడ్డిలు కలిశారు.


# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

ఆదివారం 23 జూన్ 2024




ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఎన్నికైన నారా చంద్రబాబునాయుడుకి శుభాకాంక్షలు తెలుపుతున్న రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి, టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీ సుగవాసి ప్రసాద్‌బాబు.

### పాడా బిల్లుల పరిస్థితి ఏమిటని

# జగన్‌ను నిలదీయండి



- అంత వ్యతిరేకతలోనూ జగన్‌వైపు నిలిచిన పులివెందుల వాసులు
- నెత్తిన పెట్టుకున్న వారిని కాదని.. కమీషన్ ఇచ్చే వారికి బిల్లులు చెల్లింపు
- జగనే స్వయంగా బిల్లులు చెల్లించి ఆదుకోవాలి
- పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి

**పులివెందుల, జూన్ 22, ప్రభాతవార్త ః**

పులివెందులకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎష్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసి పాడా బిల్లుల పరిస్థితి ఏమిటని నిలదీయాలని కాంట్రాక్టర్లకు పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) తెలిపారు. శనివారం విజయవాడ కేంద్రం నుండి బీటెక్ రవి ఒక వీడియో విడుదల చేశారు. ఈ సందర్భంగా వీడియోలో ఆయన మాట్లాడుతూ పులివెందుల అభివృద్ధి కోసం పాడా సంస్థను ఏర్పాటు చేసి దాదాపు రూ.700కోట్లు పనులు చేశారన్నారు. ఎన్నికలకు ముందే గత ప్రభుత్వంలో చేసిన నీరు-చెట్టు పనులకు సంబంధించిన బిల్లులు వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత చెల్లించకుండా ఇబ్బందులకు గురిచేశామని, వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాకపోతే మమ్మల్ని కూడా అదే విధంగా బిల్లులు చెల్లించకుండా ఇబ్బందులు పెడతారని, కావున మా బిల్లులు మాకు ఇప్పించాలని ఎమ్మెల్యే జగన్‌మోహన్‌రెడ్డిని, ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డిలకు వైఎస్ఆర్‌సీపీ కాంట్రాక్టర్లు మొరపెట్టుకున్నా వారికి మాయమాటలు చెప్పి పబ్బం గడుపుతూ బిల్లులు చేయకుండా మొండిచెయ్యి చూపారన్నారు. ఎన్నికల కౌంటింగ్‌కు నాలుగురోజుల ముందు పులివెందుల మెడికల్ కళాశాలకు రూ.100కోట్లు, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సంస్థలకు వేల కోట్లు విడుదల చేశారని, కానీ పాడా పరిధిలో పనులు చేసిన వారికి రిక్తహస్తాలు చూపించారన్నారు. పులివెందుల నాయకులకు బిల్లులు చేస్తే ఏమీ రాదని, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి బిల్లులు చేస్తే 10శాతం కమీషన్ వస్తుందని జగన్ బిల్లులు చేశారన్నారు. 1978 నుండి వైఎస్ కుటుంబ సభ్యులకు పులివెందుల వాసులు మద్దతు పలుకుతున్నారన్నారు. రాష్ట్రంలో ఇంత వ్యతిరేకతలోనూ 60వేలకు పైగా మెజార్టీ జగన్‌కు ఇచ్చారంటే ఆయనపై ప్రజలకు ఎంత అభిమానం ఉందో అర్థం అవుతోందన్నారు. ప్రాణాలకు తెగించి పోరాడుతూ జగన్‌రెడ్డిని ఈ ప్రాంత ప్రజలు నెత్తిన పెట్టుకుంటున్నా జగన్‌మోహన్‌రెడ్డి మాత్రం ఏ మాత్రం పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా పులివెందుల నాయకులు వాస్తవాలు గ్రహించి ఈరోజు పర్యటనకు వచ్చిన మాజీ ముఖ్యమంత్రిని బిల్లుల విషయమై ప్రశ్నించాలని కోరారు. బిల్లులు మంజూరు కాక ఇబ్బందులు పడుతున్న పులివెందుల వాసులకు లక్షల కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించిన జగన్‌మోహన్‌రెడ్డి స్వయంగా రూ.700కోట్లు ఇచ్చి బిల్లులు అయిన తరువాత తిరిగి తీసుకోవాలని, అప్పుడు ప్రత్యర్థి జగన్‌మోహన్‌రెడ్డిని అభినందిస్తామన్నారు. జగన్ మా మీద కక్షసాధింపు చేసినట్లు ఆయనపై తాము చేయమని, ఎందుకంటే పులివెందుల నాయకులు కూడా మా ప్రాంత వాసులేనని, అందుకే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు పాడాలో జరిగిన పనుల బిల్లులు నిలిపివేయకుండా మంజూరు చేయాలని సిఫార్సు కూడా చేస్తామన్నారు. పులివెందుల ప్రజలకు జగన్‌మోహన్‌రెడ్డి మీద అభిమానం ఉందని, కానీ ఆయనకు ప్రజలపై అభిమానం లేదన్నారు. కేవలం తన సొంత సంపాదనకే ప్రాముఖ్యతను ఇస్తున్నాడని, ఈ విషయాన్ని గ్రహించాలని పులివెందుల వాసులు మారెడ్డి రవీంద్రనాథరెడ్డి కోరారు.

## కార్పొరేట్ భాష్యంపై చర్యలు తీసుకోవాలి

**రాయచోటి, జూన్ 22, ప్రభాతవార్త:**



ప్రభుత్వ విద్యాశాఖ నిబంధనలను తుంగలో తొక్కి విద్యను వ్యాపారంగా మార్చిన కార్పొరేట్ భాష్యం పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి శివప్రకాష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో గల కార్పొరేట్ భాష్యం పాఠశాలపై అడ్మిన్ ఫీజుల పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తూ పుస్తకాలు, యూనిఫాం, టై, బెల్టులు అమ్ముకుంటూ విద్యతో వ్యాపారాలు చేస్తున్నారని ఆరోపించారు. అలాగే పాఠశాల ఫీజుల నియంత్రణ చట్టం ప్రకారం పాఠశాలలో ఫీజుల వివరాలను తెలుపుతూ నోటీసు బోర్డులో పెట్టడం లేదన్నారు. కండీష్ లేని బస్సులను నడుపుతున్నారని ఆరోపించారు. వివిధ రకాల కార్యక్రమాల పేరుతో విద్యార్థుల నుంచి అక్రమంగా ఫీజులు వసూలు చేసి కార్యక్రమాల నిర్వహణ సరిగా చేపట్టకుండా తల్లిదండ్రుల జేబులకు చిల్లులు పెడుతున్నారని మండిపడ్డారు. విద్యాశాఖ నిబంధనల మేరకు 25 శాతం పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉచిత విద్య ఇవ్వాలని నిబంధనలు ఉన్నా అవి ఆ పాఠశాలలో అమలు చేయడం లేదన్నారు. ఇలా అన్ని రకాలుగా విద్యాశాఖ నిబంధనలను పాటించని కార్పొరేట్ భాష్యంపై చర్యలు తీసుకోవాలని పాఠశాలను సీజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా అధ్యక్షులు సాయికుమార్ పాల్గొన్నారు.

## ఊటుకూరు కేంద్రంగా మట్టి మాఫియా

### అధికారుల తీరుపై ఆగ్రహం... జాతీయ రహదారిపై రాస్తారోకో

**రాజంపేట అర్బన్, జూన్ 22, ప్రభాతవార్త:**



పట్టపగలే మట్టిమాఫియా నడుస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. స్థానికులు మొరపెట్టుకున్న దిక్కు లేదు. గడువు ముగిసినా దోపిడి కొనసాగుతూనే ఉంది. ఇక చేసేదేమి లేక ప్రజలే రోడ్డెక్కారు. జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. వివరాల్లోకి వెలితే.. మండలంలోని ఊట్కూరు గ్రామా పొలంలో జాతీయ రహదారికి సమీపంలో మట్టి క్వారీకి గత ప్రభుత్వంలో ఓ నేతకు అనుమతి ఇచ్చారు. ఏప్రిల్ 28నాటికి గడువు ముగిసింది. అయినా గ్రావెల్ తవ్వకాలు మాత్రం బంద్ కాలేదు. అధికారులకు తెలిపిన ముడుపుల మత్తులో పట్టించుకోలేదు. మైనింగ్, రెవెన్యూ శాఖలు మట్టి మాఫియాకు సహకరించారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడ స్థానికులు త్వకాలు నిలిపివేయాలని కోరారు. అధికారులు పట్టించుకోకపోవడంతో శనివారం ప్రజలు ఆందోళనకు దిగారు. తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు సతీష్ రాజు ఆధ్వర్యంలో తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు ప్రజలతో కలిసి జాతీయ రహదారిపై రాస్తారోకో నిర్వహించారు. ఉదయం నుంచి టిప్పర్లలో గ్రావెల్ పెద్దఎత్తున తరలించారు. అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ టిప్పర్లను సీజ్ చేయాలని రాస్తారోకోలో డిమాండ్ చేశారు. దీంతో రెవెన్యూ అధికారులు దిగివచ్చి గ్రావెల్ తవ్వకాలను నిలిపివేశారు. 8టిప్పర్లను సీజ్ చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో రాస్తారోకో విరమించారు. ఏప్రిల్ నెలాఖరు నుండి రెండు నెలల పాటు జరిగిన అక్రమ గ్రావెల్ తవ్వకాలపై విచారణ జరిపి మట్టి మాఫియాపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేశారు. క్రిమినల్ కేసులు నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కర్ణాటం, చెంగల్‌రాయుడు, సాంబారు లక్ష్మినారాయణ, గణేష్, చెంగల్ రాజు, ఊడుగురు గ్రామ ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



# వైభవంగా సీతారాముల పౌర్ణమి కల్యాణం



కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు



పాల్గొన్నా భక్తులు

**ఒంటిమిట్ట, జూన్ 22 ప్రభాతవార్త:**

స్థానిక కోదండరామాలయంలో శనివారం సీతారాముల కల్యాణంఆత్యం త వైభవంగా నిర్వహించారు. ప్రతి నెల పౌర్ణమి రోజున ఆలయంలో సీతారాముల కల్యాణం నిర్వహిస్తారు. ఆందులో బాగంగా శనివారం నిర్వహించారు. ముందుగా మూల విరాట్‌లకు ఆభిషేకం చేసి ప్రత్యేక పూలతో ఆలంకరించారు. ఆనంతరం ఉత్సవ మూర్తులను ప్రత్యేకంగా ఆలంకరించి వేదికపై ఆశీనులను చేశారు. వేద మంత్రోచ్చారనలమధ్య కల్యాణ తంతును ప్రార ంభించారు. ఆలయ అర్చకులు వీణరాఘవాచార్యులు. శ్రావన్‌కుమార్‌లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆనంతరం ఉత్సవ మూర్తులపై జిలకరా బెల్లం ఆమర్చారు. తరువాత మాంగల్యాధారణ గావించారు. కల్యాణానికి రాష్ట్రంలోని పలు ప్రాంతాలనుంచి భక్తులు విచ్చేసి కల్యాణాన్ని వీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా టిటిడి ఆదికారులు తగిన చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆదికారులు, భక్తులు పాల్గోన్నారు.

### జగన్ ఐదేళ్ల అక్రమాలపై

# విచారణ చేయాలి

**రాజంపేట అర్బన్, జూన్ 22, ప్రభాతవార్త:**

జగన్‌మోహన్ రెడ్డి పాలనలో గత అయిదు సంవత్సరాల్లో జరిగిన అవినీతిపై విచారణ జరపాలని బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ పోతుగుంట రమేష్ డిమాండ్ చేశారు. గత ఐదు సంవత్సరాల్లో జరిగిన మద్యం కుంభకోణం, ఇసుక మట్టి భూదందాలపైన సమగ్ర విచారణ చేపట్టాలన్నారు. బిజెపి కార్యాలయంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నంద్యాల ఇంచార్జ్ పోతుగుంట రమేష్ నాయుడు మాట్లాడుతూ మద్యం కుంభకోనం విపరీతంగా దేశంలోనే అతిపెద్ద కుంభకోణం అన్నారు. 12రూపాయలకు తయారైన బాటిల్‌ను 200రూపాయలకు అమ్మడం అది కూడ డిజిటల్ కరెన్సీతో కాకుండా పూర్తి క్యాష్ రూపంలో తీసుకోవడం వీటిన్నిటి వెనుక వేలాది కోట్ల రూపాయలు అక్రమాలు జరిగాయని అన్నారు. వీటిన్నింటిపైన సీబీఐ చేత సమగ్ర విచారణ జరిపై బాధ్యులపై చర్యలు తీసుకొని శిక్షించాలని డిమాండ్ చేశారు. అలాగే రాష్ట్రంలో ఇసుక, మట్టి మాఫియా, కబ్జాపైన సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులపైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే రాజంపేటలో గత ఐదు సంవత్సరాల్లో విచ్చలవిడిగా ప్రభుత్వ భూములు ఆక్రమణలు జరిగాయన్నారు. మంగంపేట బరైటీస్‌లో విచ్చలవిడిగా ముగ్గురాయిని వ్యాపారం చేసి కోట్ల రూపాయలు అవినీతి సొమ్ము కూడబెట్టుకున్న వెంకటరెడ్డి లాంటి అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని దానిపైన కూడ సమగ్ర విచారణ జరింపిచాలని కోరారు. బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి పట్టుపోగుల ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శులు రమణ, జీకే నాగరాజు, బిజెపి పట్టణ కార్యదర్శి పెనుగొండ రమణ, జీకే నాగరాజు, యువమోర్చా మండల అధ్యక్షుడు పత్తిపాటి నవీన్‌కుమార్, ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్, బిజెపి పార్లమెంట్ నాయకులు పాల్గొన్నారు.



## చరిత్రలో స్పీకర్ ఎన్నిక ఏ పార్టీ బహిష్కరించలేదు

### టీడీపీ అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి

**చాపాడు, జూన్ 22, ప్రభాతవార్త:**



ఆంధ్రప్రదేష్ చరిత్రలో అసెంబ్లీలో ఇప్పటివరకు స్పీకర్ ఎన్నికను ఏ పార్టీ బహిష్కరించలేదని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ సంధర్బంగా శనివారం ఆయన మాట్లాడుతూ వైనాట్ 175 అన్న వైకాపా పార్టీ కేవలం 11సీట్లు మాత్రమే గెలుచుకొని ప్రతిపక్ష స్థానంలో కూర్చొకపోవడం సిగ్గుచేటన్నారు. 2019 ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి 23సీట్లు వస్తే దేవుడు రాసిన స్క్రిప్ట్ అని అవహేళన చేసిన వైకాపా నాయకులు మొన్న జరిగిన ఎన్నికలలో కేవలం 11సీట్లతో గెలవడం దేవుడు రాసిన స్క్రిప్ట్ కాదా అని ఎద్దేవా చేశారు. 2029 ఎన్నికలలో వైకాపా ప్రభుత్వం వస్తుందని వైకాపా నాయకులు అనుకోవడం మతిభ్రమించడమే అన్నారు.

## దోమలు ప్రభలకుండా కోనేరులో చేపపిల్లలు

**రాజుపాళెం, జూన్22, ప్రభాతవార్త.**

మండల పరిదిలోని కొర్రపాడు గ్రామంలో శనివారం పాడుబడిన కోనేరులో గంబూసియా జాతి చేపపిల్లలను జిల్లా మలేరియా అధికారి ఆదేశాలమేరకు సబ్‌యూనిట్ అధికారి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ప్రాథమిక ఆరోగ్యఉపకేంద్రం ఏయన్‌ఎం మరియమ్మ మరియు జడ్‌పిహెచ్ పాఠశాల ప్రాధానోపాధ్యాయురాలు నాగేశ్వరి సమక్షంలో వదలటం జరిగినది. ఈసందర్బంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు ప్రభలి విషజ్వరాలు, మలేరియా రోగాలకు కారకమైన దోమలను నియంత్రించుటకు దోమలగుడ్లు లార్వాలను తిని ఈగంబూసియా చేపలు సమర్ధవంతంగా పనిచేస్తాయని తెలిపారు. ఆరోగ్యకార్యకర్తలు వైద్యఅధికారులు తెలుపు సూచనలు సలహాలు పాటించి సీజనల్ వ్యాధులు సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామంలోని ఆశాకార్యకర్తలు పాల్గోన్నారు.



### ఇసుక అక్రమ రవాణాపై

# చర్యలు లేవా..!

**కలికిరి, జూన్ 22, ప్రభాతవార్త:**

రాష్ట్రంలో ప్రభుత్వం మారినప్పటికీ అక్రమ దారుల ఆగడాలు ఆగడం లేదు. గత ప్రభుత్వంలో ఇసుక అక్రమ దారులు రాత్రి, పగలు తేడా లేకుండా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమంగా ఇసుకనఉ తరలించి లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకున్నారు. కలికిరి మండలంలోని బాహుదా నది నుంచి ఇసుకను అక్రమంగా ట్రాక్టర్లు, టిప్పర్లతో పక్క రాష్ట్రాలకు అక్రమంగా తరలించి కోట్లాది రూపాయలు దండుకున్నారు. వైసీపీ నాయకుల అండదండలుండడంతో ఇసుక అక్రమదారులను అదుపు చేసేందుకు పోలీసులు సైతం ఏమీ చేయలేక నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరించారు. ప్రస్తుతం ఇసుక అక్రమ దారులు పగటి వేళ ఇసుక తరలించకుండా రాత్రివేళల్లో బాహుదా నది నుంచి కొందరు ఇసుకను తరలించగా మరికొందరు గతంలో తమ ఇళ్ల వద్ద అక్రమంగా డంప్ చేసుకున్న ఇసుకను రాత్రివేళల్లో అక్రమంగా తరలిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా మండల స్థాయి పోలీసులతో పాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసు అధికారులకు గత ప్రభుత్వం అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం ఇసుక అక్రమ రవాణా రాత్రివేళల్లో జరుగుతున్నా వాల్మీకిపురం ఎన్‌ఫోర్స్‌మెంట్, పోలీసులు పట్టించుకున్న పాపాన పోలేదని కలికిరి మండలంలోని మేడికుర్తి, పల్లవోలు, మహల్ గ్రామాలకు చెందిన ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత ఉన్నతాధికారులు ఇసుక అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా ఉంచి అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాల్సి ఉంది.

### మున్సిపల్ కార్యాలయంలో

# సీఎం ఫోటో లేకపోవడంపై రసాభాస



**రాజంపేట అర్బన్, జూన్ 22, ప్రభాతవార్త:**

రాజంపేట మున్సిపల్ కార్యాలయ సమావేశ భవణంలో సీఎం ఫోటో ఏర్పాటుచేయకపోవడంపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి సీఎం బాధ్యతలు స్వీకరించిన తర్వాత కూడ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఫోటోలు ఉండడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. జగన్ ఫోటో తొలగించాలని డిమాండ్ చేశారు. రాజంపేట మున్సిపల్ కమీషనర్ రాంబాబుతో వాగ్విదానికి దిగారు. ఈ విశయాన్ని పలు మార్లు చెప్పినా పట్టించుకోకపోవడం పై మండిపడ్డారు. అందుకే తాము రావాల్సి వచ్చిందని స్పష్టం చేశారు. మున్సిపల్ సభాభవణం, చైర్మెన్ ఛాంబర్‌లో చంద్రబాబు ఫోటోలు ఏర్పాటుచేశారు. చైర్మెన్ ఛాంబర్‌లో కూడ ప్రవేశించి సీఎం ఫోటో ఏర్పాటు చేశారు. మున్సిపల్ అధికారుల తీరుపై పార్టీ అధినేతలకు ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు టి.సంజీవరావు, పి.సుబ్రమణ్యానాయుడు, కొల్లి రెడ్డయ్య నాయుడు, టి.ఆనంద్, అబూబకర్, మేడా ముని, మిరియాల జ్యోతి, టీఎన్ఎస్ఎఫ్ నేతలు వేణుగోపాల్, పోలి శివకుమార్ పాల్గొన్నారు.

# నేత్రానందం శ్రీ వెంకటేశ్వరుని కల్యాణం

**చిట్వేలి, జూన్ 22, ప్రభాతవార్త:**



చిట్వేలి మండల పరిధిలోని అగ్రహారం గ్రామంలో వెలసిన శ్రీ భూనీళా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శనివారం రాత్రి శ్రీదేవి భూదేవి ఉభయ దేవేరులతో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణం నేత్రానందంగా జరిగింది. వేలాది మంది భక్తులు కల్యాణాన్ని వీక్షించారు. అర్చకులు కల్యాణ ఘట్టంలోని ప్రతి విషయాన్ని వివరించగా భక్తులంతా ఆసక్తితో తిలకించారు. ఆలయ పెద్దలు ఉదయం నుంచి ప్రత్యేక పూజలతో పాటు మధ్యాహ్నం భారీ అన్నదానం నిర్వహించారు. స్వామి వారి కల్యాణానికి రాజకీయ నాయకులు, అధికారులు, పెద్దఎత్తున భకక్తులు హాజరయ్యారు. కాగా ఆదివారం నిర్వహించే రథోత్సవం ఉత్సవం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుంది.



# 26న మండల సమావేశం

**దువ్వూరు, జూన్ 22, ప్రభాతవార్త:**

ఈనెల 26వ తేది బుధవారం ఉదయం 10గంటలకు దువ్వూరు మండల ప్రజాపరిషత్ సాధారణ సర్వసభ్య సమావేశంను నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సుగుణ శ్రీ తెలిపారు. సమావేశమునకు ఎంపీపీ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో విద్య, వైద్యం, విద్యుత్, వ్యవసాయం, గ్రామీణ నీటి పారుదల అంశాలు రెవెన్యూ శాఖ, ఐసీడీఎస్, ఉపాధి హామీ, గృహనిర్మాణం తదితర అంశాలపై చర్చ జరుగుతుందన్నారు. ఈ సమావేశానికి సంబంధిత ఎంపీటీసీలు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. అలాగే మండల స్థాయి అధికారులు తమ ప్రగతి నివేదికలతో హాజరై సభలో వివరించాలన్నారు.

# ఆసక్తి గల వారు వేలంపాటలో పాల్గొనండి

**ముద్దనూరు, జూన్ 22, ప్రభాతవార్త:**



ముద్దనూరు గ్రామ మేజర్ పంచాయతీ 2024-2025 ఆర్ధిక సంవత్సరమునకు సంబంధించిన బస్టాండ్, జంతువధశాల మరియు సులభ్ కాంప్లెక్స్‌లకు బహిరంగ వేలం పాటను ఈనెల 28వ తేదిన సాయంత్రం 03:00గంటల నుండి నిర్వహించబడునని పంచాయతీ కార్యదర్శి వీరభద్రుడు శనివారం రోజు విలేకరులకు తెలిపారు. బస్టాండ్‌కు రూ.2,00,000/-. జంతువధ శాలకు రూ.20,000, సులభ్ కాంప్లెక్స్‌కు డిపాజిట్ రూ.1000గా నిర్ణయించామని, ఆసక్తి గల వారు డిపాజిట్ మొత్తమును గ్రామ పంచాయతీకి చెల్లించి వేలములో పాల్గొనవలసినదిగా ఆయన తెలియజేశారు. ఇతర వివరములకు ముద్దనూరు గ్రామ పంచాయతీ కార్యాలయంలో సంప్రదించవలసిందిగా కోరారు.

# అది అతి అయ్యిందేమో !

**బరువు పెరిగితే ఎక్కువ తినేస్తున్నామేమో అన్న కంగారు. నిద్ర పట్టకపోతుంటే ముందే మెనోపాజ్ వస్తోందేమో అన్న భయం, గాయాలు మానకపోతే మధుమేహమేమో ఇలా అనుమానించుకుంటూ పోతుంటాం. అయితే ఒత్తిడి కలిగించే హార్మోను పెరిగిందేమో గమనించుకోమంటున్నారు నిపుణులు.**



✦ మెటబాలవజం సరిగా ఉండాలన్నా.. రక్తంలో చక్కెరలు, హార్మోన్ల స్థాయుల్లో సమన్వయం జరగాలన్నా కాస్త ఒత్తిడి మంచిదే. అంటే దానికి కారణమయ్యే కార్టిసాల్ కొద్దిస్థాయుల్లో విడుదలైతే ఆరోగ్యమే. అది హద్దు దాటితేనే అనారోగ్యం పొట్ట పెరిగిపోతోంది. దుస్తుల్లోంచి కనిపిస్తోందంటూ తెగ ఇబ్బంది పడిపోతాం కదా! అది పెరుగుతూ వస్తోన్నా అనుమానించాల్సిందే. ఒత్తిడితో తెలియకుండానే స్వీట్లు, చిరుతిళ్లవైపు ఆకర్షితులం అవుతాం. అదేమో బరువు పెరగడానికి కారణమవుతుంది. ఒత్తిడి పెరిగేకొద్దీ శరీరంలో నిల్వ ఉండే గ్లూకోజు ఎక్కువగా ఉత్పత్తి అవుతుంది. అదీ పొట్ట దగ్గర కొవ్వుగా చేరుతుందట.

✦ రాత్రుళ్లు నిద్ర పట్టకపోవడం పట్టినా పదే పదే మెలకువ రావడమూ కార్టిసాల్ పెరిగడానికి సూచనలే. పదే పదే ముఖం వాయడం, నీరు చేరినట్లుగా అనిపించినా తేలిగ్గా తీసుకోవద్దు. అంతెందుకు శరీరంపై ఏవైనా గాయాలైతే కొన్ని రోజుల్లో మానడం మామూలే. గాయం తీవ్రతను బట్టి నయమయ్యే సమయంలో మార్పు ఉంటుంది. చిన్నచిన్నవీ తగ్గడం లేదంటే దానికి కారణమయ్యే సైటోకైన్స్ సరిగా పనిచేయడం లేదని అర్థం పెరిగిన ఒత్తిడి హార్మోన్ ఉత్పత్తి సైటోకైన్స్ పనితీరుకు అడ్డుపడి, శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌కి కారణమవుతాయి.

✦ తిండి పడలేదు,జీర్ణవ్యవస్థలో ఏదో ఇబ్బంది.. గ్యాస్ పదే పదే పలకరిస్తోంటే మనం చెప్పుకొనే కారణాలే ఇవి. కొన్నిసార్లు నెలసరి రాబోతోందని సర్దిపుచ్చుకుంటాం కూడా. కానీ అతి ఒత్తిడి కూడా జీర్ణప్రనరకియపై ప్రభావం చూపుతుంది.

# వ్యాక్సింగ్ ఇంట్లోనే ఇక !

**దీర్ఘ కాలం పాటు అవాంఛిత రోమాలు రాకుండా ఉంటాయని చాలామంది వ్యాక్సింగ్ చేయించుకుంటారు. కానీ అన్నిసార్లూ పార్లర్‌కి వెళ్లడం కుదరకపోవచ్చు. ఇంట్లోనే చేసుకుందామంటేనేమో.. వాక్స్ ఆరిపోతోంటే పదే పదే వేడిచేయడం దగ్గర్నుంచి పూర్తయ్యాక ఆ పాత్రని శుభ్రపరచడం వరకు పెద్ద తతంగంలా తోస్తుంది. కానీ ఈ ప్రక్రియనూ సులువు చేస్తూ కొన్ని మార్గాలున్నాయని తెలుసా?**

**పెదాల కోసం...** పెదవి పైభాగం, కనుబొమలకీ వ్యాక్స్ చేయించు కుంటారా? అయితే వాటికోసం ప్రత్యేకంగా వ్యాక్సింగ్ స్ట్రిప్స్ ఉన్నాయని తెలుసా? వీటిని కావాల్సిన ప్రదేశంలో అతికించుకుని, కొద్దిసేపయ్యాక లాగేస్తే సరిపోతుంది. చిన్నగా ఉంటాయి కాబట్టి, ఇబ్బందీ ఉండదు. పైగా కూల్ వ్యాక్స్ కాబట్టి, కాలుతుందన్న భయమూ అక్కర్లేదు. వ్యాక్సింగ్ పెన్ అయినా ఉత్తమ ఎంపికే! దీన్ని కాసేపు వేడినీటిలో వేసి ఉంచితే.. లోపలి పదార్థం సులువుగా బయటకు వచ్చేలా తయారవుతుంది. కావాల్సిన ప్రదేశంలో రాసి, స్ట్రిప్‌తో లాగేస్తే సరి. పై పెదవి, కనుబొమలు, గడ్డం వంటి ప్రదేశాలకు చక్కని ఏర్పాటు కదూ.



**రోల్ చేయడమే...** కాళ్లు, చేతులకు కాస్త ఎక్కువ మొత్తంలోనే వ్యాక్స్ కావాలి. అలాగని పాత్రలో ఎప్పటికప్పుడు వేడిచేసుకుంటూ వాడుకోవాలంటే చిరాకే దాన్ని సులువు చేస్తుందీ వ్యాక్సింగ్ రోలర్. ఇదో ఎలక్ట్రిక్ పరికరం కరెంటులో పనిచేస్తుంది. దీనిలో వ్యాక్స్‌తో నిండిన కాట్రిడ్జ్ ఉంటుంది. అవసరమైనప్పుడు బటన్ ఆన్ చేసుకుంటే వ్యాక్స్ వేడవుతుంది. దాన్ని కావాల్సిన ప్రదేశంలో రోల్ చేసుకుంటే వ్యాక్స్ పలుచని పొరలా అంటుకుంటుంది. స్ట్రిప్స్ సాయంతో అవాంఛిత రోమాలను లాగేయడమే. ఇదైతే అతిగా వేడెక్కడం, కాలుతుందేమో అన్న భయం ఉండదు. కావాల్సినప్పుడు స్విచ్ ఆన్ చేసుకుంటే సరిపోతుంది.



**నొప్పి ఉండదు...** చాలకాలం పాటు రోమాలు రావన్నది వాస్తవమే కానీ, వ్యాక్సింగ్ చేయించుకునేప్పుడు కలిగే నొప్పి, మంటలను భరించడమే కష్టం కదూ. అయితే ఈ వ్యాక్సింగ్ పౌడర్లు ప్రయత్నించేయండి. చాక్లెట్, గంధం, రోజ్, పసుపు వంటి ఫ్లేవర్లలో. సహజ పదార్థాలతో చేస్తున్నారు. వేడిచేయాల్సిన పని ఉండదు నొప్పి భయం అసలే లేదు. కావాల్సినంత పొడిని తీసుకుని నీళ్ల లేదా పాలల్లో కలపాలి. ఈ మిశ్రమాన్ని సమస్య ఉన్నచోట రాసి, ఆరనివ్వాలి. ఆపై తడి వస్త్రం లేదా టిష్యూతో తుడిస్తే చాలు వెంట్రుకలన్నీ ఊడొచ్చేస్తాయి. చర్మానికీ పోషణ. ☐




# చిన్నారులకు పోషకాల జావ..

**పుట్టిన పాపాయికి ఆరు నెలల వరకూ తల్లిపాలే అన్నీ. ఇక ఆ తర్వాత నుంచీ వాళ్లకు పోషకాహారం ఏం ఇవ్వాలి? ఎంత ఇవ్వాలి? ఎన్నో ప్రశ్నలు.. రకరకాల రెడీమేడ్ ఉత్పత్తులూ పెట్టేస్తుంటారు కొందరు తల్లులు. కానీ అవి బుజ్జాయిల ఆరోగ్యానికి మేలు చేయవు. బదులుగా పోషకాల సమ్మేళనం..సూపర్‌ఫుడ్ అయిన రాగిజావను చంటి పిల్లలకు ఇవ్వమంటున్నారు నిపుణులు.** పురాతన కాలంలో విరివిగా వాడే ఈ జావ మళ్లీ ఇప్పుడు పిల్లలకు సూపర్‌ఫుడ్‌గా ఎందుకు మారిందో తెలుసుకుందాం పదండి.



✦ పసిపిల్లల్లో జీర్ణవ్యవస్థ రోజురోజుకూ వృద్ధి చెందుతుంటుంది. అందుకే తేలిగ్గా జీర్ణమయ్యే ఈ రాగిజావను పిల్లలకు తాగించడం వల్ల పొట్టకు ఏ ఇబ్బందీ కలగదు. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణశక్తిని పెంచి మలబద్ధకం రాకుండా నిరోధిస్తుంది. పైగా ఆకలీ పెరుగతుంది. దాంతో శరీరానికి కావాల్సిన పోషకాలు అంది ఆరోగ్యంగా ఎదుగుతారు.

✦ముఖ్మంగా ఎదిగే పిల్లలకు కాల్షియం అవసరం. ఇందులో మిగతా తృణధాన్యాల కంటే 5-30రెట్లు అధికంగా కాల్షియం ఉంటుంది. కాబట్టి రాగిజావ వారికి మంచి ఎంపిక.

✦ ముఖ్యంగా ఎదిగే పిల్లలకు కాల్షియం అవసరం. ఇందులో మిగతా తృణధాన్యాల కంటే 5-30 రెట్లు అధికంగా కాల్షియం ఉంటుంది. కాబట్టి రాగిజావ వారికి మంచి ఎంపిక.

✦ కణాల అభివృద్ధికి ప్రొటీన్ చాలా అవసరం. రాగిలో అధికంగా ఉండే ప్రొటీన్ కండపుష్టిని పెంచుతుంది.పైగా మొలకెత్తించి చేసిన రాగిపిండిలో ప్రొటీన్ రెండు రెట్లు అధికంగా ఉంటుంది. ఇది పిల్లల్లో పోషకాహారలేమి రాకుండా అడ్డుకుంటుంది.

✦ ఇందులోని ఐరన్ రక్తహీనత రాకుండా నిరోధిస్తుంది. అందుకే రోజూ తగిన మోతాదులో పిల్లలకు దీన్ని ఇవ్వమని సూచిస్తున్నారు.

✦ రాగిజావలో ఉండే పోషకాలు, మంచి కొవ్వులు పిల్లలు ఆరోగ్యకరమైన బరువుతో ఎదగడానికి సహకరిస్తాయి.

✦ రాగుల్లోని యాంటీ ఆక్సిడెంట్ గుణాల వల్ల రోగనిరోధక శక్తి పెరుగుతుంది. దీన్ని క్రమం తప్పకుండా ఇస్తే పిల్లల్లో దగ్గు, జలుబు, జ్వరం లాంటివి రాకుండా ఉంటాయి.

✦ రాగిలో ఉండే ట్రిప్టోఫాన్ అనే అమైనో ఆమ్లం నరాలను ప్రభావితం చేసి, మంచినిద్రను అందిస్తుంది. కాబట్టి వాళ్లు రాత్రుళ్లు బాగా నిద్రపోతారు.

ఎప్పుడు ఇవ్వొచ్చంటే... ఆరు నుంచి ఎనిమిది నెలల మధ్యలో పిల్లలకు రాగిజావ అలవాటు చేయొచ్చంటున్నారు నిపుణులు. ఈ సమయానికల్లా పిల్లల్లో చాలావరకూ తల నిలబెట్టడం, సపోర్టుతో కూర్చోవడం లాంటి మోటార్ స్కిల్స్ డెవలప్ అయి ఉంటాయి. కాబట్టి వాళ్లు ఆ రుచినీ, టెక్స్చర్‌నీ గ్రహిస్తారు. మొదట తక్కువ పరిమాణంతో మొదలు పెట్టి, అలవాటయ్యే కొద్దీ పరిమాణం పెంచుకుంటూ వెళ్లిచ్చు. చంటిపిల్లల నుంచి ఎదిగే వయసు పిల్లలందరికీ రాగిజావను ఇవ్వొచ్చు. మొలకెత్తించి తయారుచేసిన రాగిపిండి అయితే చాల మంచిది. మొలకెత్తించడం వల్ల అందులో ఉండే ప్రొటీన్లు అమైనో ఆమ్లాల రూపంలోకి మారి తేలిగ్గా జీర్ణం అవుతుంది. మరి జావ ఎండల్లోనే కాదు, అన్ని కాలాల్లోనూ పోషకాల రారాజైన రాగిజావను పిల్లలకు అందిద్దామా! ☐



# చులకన చేయొద్దు !

కొంత మంది దంపతుల్దిరూ నింపాదిగా చర్చించుకోరు ఒకరిపై మరొకరు కోపంతో రగిలిపోతారు. ఒకరినొకరు నిందించుకోవడం మొదలుపెడతారు. ఇటువంటి వాతావరణం కుటుంబ సంతోషాన్ని దూరం చేస్తుందంటున్నారు నిపుణులు. కాబట్టి..

ఎదుటివారితో మాట కలపడం ఓ కళ. అందులోనూ జీవిత భాగస్వామితో మరింత అపురూపంగా మాట్లాడాలి. అప్పుడే ఆ వైవాహికబంధం సాఫీగా సాగిపోతుంది. అలా జరగలంటే ఎదుటివారికన్నా తామే ఎక్కువ, నాకే అన్నీ తెలుసనే ఆలోచన భార్యాభర్తల్లో ఎవరికీ ఉండకూడదు. లేదంటే భాగస్వామిపై చులకన భావం పెరుగతుంది. అలాకాకుండా అవతలివారిలోనిప్రత్యేకతను గుర్తించి విలువనివ్వండి. ఇద్దరి మధ్యా అసమానతలకు చోటుండదు.

**నియంత్రించుకోవాలి....** దంపతులు ఏదైనా విషయంపై చర్చించుకున్నప్పుడు..ఎదుటివారు చెప్పింది నచ్చకపోతే కోపానినన ప్రదర్శించొద్దు. కూల్‌గా ఆ సందర్భాన్ని డీల్ చేయడం నేర్చుకోవాలి. స్వీయ నియం త్రణ ఉండాలి. అవతలి వారెందు కలా మాట్లాడు తున్నారని ఆలోచించాలి. ఇలా ఇరువురూ చేసేనత సమస్య తేలికవుతుంది కోపానికీ తావుండదు.

**మృదువైన మాటలతో..** ఏ విషయాన్నైనా చర్చించాలనుకు న్నప్పుడు మృదువైన మాటలతోనే సంభాషణ కొనసాగించాలి. ఎదుటివారి అభిప్రాయానికి విలువనిస్తూ, వారు చెప్పేది పూర్తిగా వినాలి. ఆ తర్వాత మీ ఆలోచననీ మృదువుగా చెప్పగలగాలి.

# మోడీ బృందంలో మహిళా మంత్రులు

**ఐదేళ్లకోసారి వచ్చే ఓట్ల పండగ ఇటీవలే ముగిసింది. దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ తన బృందంతో కలిసి ముచ్చటగా మూడోసారి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సారి మోడీ బృందంలో ఏడుగురు మహిళలకు స్థానం లభించింది. అందులో ఇద్దరికి క్యాబినెట్ హోదా దక్కగా..ఐదుగురికి సమాయమంత్రులుగా అవకాశం లభించింది. అయితే మోడీ 2.0లో 10 మంది మహిళలకు మంత్రి పదవులు దక్కగా ఇప్పుడు ఆ సంఖ్య 7కు తగ్గింది. గత ప్రభుత్వంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేసిన నిర్మలా సీతారామన్‌తో పాటుభాజపా ఎంపిలు అన్నపూర్ణాదేవి, శోభా కరంద్లాజె, రక్షా ఖడ్సే, సావిత్రి ఠాకూర్, నిముబెన్ బాంభణియా, అప్నాదళ్ ఎంపి అనుప్రియా పటేల్ మంత్రి పదవులు సొంతం చేసుకన్నారు. కేంద్ర మంత్రులుగా ప్రభుత్వంలో ముఖ్య పాత్ర పోషించే అవకాశం దక్కించుకున్న వీరి గురించి మీకోసం..**

### పోటీ చెయ్యకుండానే మరోసారి ...

నిర్మలా సీతారామన్ 1959 ఆగస్టు 18వ తేదీన



తమిళనాడులోని ముదరైలోని జన్మించారు. ఆమె తిరుచిరాపల్లిలోని సీతాలక్ష్మి రామస్వామి కాలేజీ నుంచి ఎకనమిక్స్‌లో డిగ్రీ పట్టా అందుకున్నారు. ఆ తర్వాత న్యూఢిల్లీలోని జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయంలో మాస్టర్స్ పూర్తి చేశారు. చదువు పూర్తి చేసిన తర్వాత లండన్ వెళ్లిన ఆమె. అగ్రికల్చర్ ఇంజినీర్స్ అసోసియేషన్‌లో అసిస్టెంట్ ఎకనమిస్ట్‌గా పని చేశారు. ఆ తర్వాత భారత్‌కు తిరిగి వచ్చిన నిర్మల 2003 నుంచి 2005 దాకా జాతీయ మహిళా కమిషన్ సభ్యురాలిగా పని చేశారు. ఈ సమయంలో పలు మహిళా అంశాలపై గళమెత్తారు. 2008లో భాజపాలో చేరిన ఆమె 2014 వరకూ పార్టీ అధికార ప్రతినిధిగా సేవలందించారు. 2014లో మోదీ ప్రభుత్వంలో మొదటిసారి మంత్రిగా నియమితులయ్యారు. ఆ సమయంలో ఆర్థిక శాఖ సహాయమంత్రిగా పనిచేశారు. ఆ తర్వాత కీలకమైన రక్షణ, ఆర్థిక శాఖలకు మంత్రిగా సేవలందించారు. 2022లో ఫోర్బ్స్ ప్రకటించిన 100 మందిలో శక్తివంతులైన మహిళల్లో ఒకరిగా నిలిచారు. ఆర్థిక మంత్రిగా వరుసగా ఆరుసార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టి పలు రికార్డులను నమెదు చేశారు. ఈ నక్రమంలోనే మరోసారి క్యాబినెట్ హోదా దక్కించుకున్నారు. రాజ్యసభ సభ్యురాలిగా కొనసాగుతోన్న నిర్మల ఇంతవరకు ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీ చేయకపోవడం గమనార్హం.

**అనూహ్యంగాఅడుగుపెట్టి ...** అప్పటివరకు సాధారణ గృహిణిగా ఉన్న **అన్నపూర్ణాదేవి** భర్త రమేష్ యాదవ్ మరణంతో అనూహ్యంగా రాజకీయాల్లోకి వచ్చారు. 1998లో కోడర్మా స్థానానికి జరిగిన ఉప ఎన్నికల్లో ఆర్జేడీ పార్టీ తరపున పోటీ చేసి మొదటిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆ తర్వాత రెండుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి రాష్ట్ర మంత్రిగానూ సేవలందించారు. 2014 నుంచి 2019 వరకు అర్జేడీ జార్ఖండ్ శాఖకు అధ్యక్షురాలిగా పనిచేశారు. రాజకీయ సమీకరణాలు మారడంతో 2019లో ఆమె భాజపాలో చేరారు. అదే సంవత్సరం మొదటి సారిగా కోడర్మా పార్లమెంట్ స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. రాంచీ విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ పూర్తి చేసిన ఆమెకు 2021లో కేంద్రమంత్రిగా అవకాశం లభించింది. తాజాగా అదే నియోజకవర్గం నుంచి మరోసారి పోటీ చేసిన ఆమె తన సమీప సిపిఐ(ఎం) అభ్యర్థి వినోద్ కుమార్ సింగ్‌పై 3.77 లక్షల ఓట్ల తేడాతో విజయం సాధించారు.ఈ క్రమంలోనే తాజా మంత్రివర్గంలో క్యాబినెట్ హోదా దక్కించుకున్నారు.





**రాజధానిలో ఏకైక మహిళ ..** కర్ణాటకలోని ఓ మారుమూల గ్రామంలో జన్మించిన **శోభా కరంద్లాజే**ను అందరూ ముద్దుగా 'శోభక్క' అని పిలుస్తుంటారు. ఆమె సోషల్ వర్క్ విభాగంలో మంగళూరు విశ్వవిద్యాలయం నుంచి మాస్టర్స్ చేశారు. ఆ తర్వాత మైసూర్ యూనివర్సిటీలో సామాజిక శాస్త్రంలో ఎంఎ చేశారు. రాడికల్ భావాలు కలిగిన శోభ చిన్నవయసులోనే ఆర్ఎస్ఎస్‌లో చేరి కీలక సభ్యురాలిగా మారారు. 1996లో భాజపాలో చేరి ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఈ క్రమంలోనే ఉడిపి జిల్లా భాజపా మహిళా మోర్చా విభాగానికి జనరల్ సెక్రటరీగా ఎంపికాయ్యారు. 2008లో మొదటిసారిగా ఎమ్మెల్యేగా ఎన్నికైన శోభ.. పలు శాఖలకు రాష్ట్రమంత్రిగానూ సేవలందించారు. ఆ తర్వాత 2014, 2019 పార్లమెంట్ ఎన్నికల్లో ఉడిపి-చిక్కమగలూరు స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. ఈ క్రమంలోనే 2021లో మొదటిసారి కేంద్రమంత్రిగా అవకాశం దక్కించుకున్నారు. 2024 ఎన్నికల్లో తన నియోజకవర్గాన్ని వదలిపెట్టిన శోభ.. బెంగళూరు నార్త్ స్థానం నుంచి పోటీ చేసి విజయం సాధించారు. తద్వారా బెంగళూరు స్థానానికి ఎన్నికైన మొదటి మహిళా ఎంపిగా చరిత్ర సృష్టిం చరు.

**సామాజిక కార్యకర్తగా మొదలై...**

మధ్యప్రదేశ్‌కు చెందిన **సావిత్ర ఠాకూర్** 1996లో ప్రజాజీవితంలోకి వచ్చారు. దాదాపు పదేళ్ల పాటు సామాజిక కార్యకర్తగా



పనిచేసిన ఆమె గిరిజన, పేద మహిళల అభ్యున్నతి కోసం కృషి చేశారు. ఆ తర్వాత 2003లో భాజపాలో చేరిన ఆమె జిల్లా పంచాయతీ సభ్యురాలిగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత సంవత్సరం వ్యవధిలోనే జిల్లా పంచాయతీ అధ్యక్షురాలిగా ప్రమోషన్ సాధించారు. 2014లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో ధార్ స్థానం నుంచి పోటీ చేసి మొదటిసారి పార్లమెంట్‌లో అడుగుపెట్టారు. 2019లో టికెట్ లభించకపోయినా పార్టీలోనే ఉంటూ వివిధ పదవులు నిర్వర్తించారు. ఇటీవలే జరిగిన ఎన్నికల్లో ధార్ సీటు దక్కించుకుని రెండోసారి ఎంపిగా విజయం సాధించారు. ఈ క్రమంలోనే మొదటిసరిగా మంత్రివర్గంలో

# ఫ్లైఓవర్ అండర్ బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయాలి

**పీలేరు, జూన్ 22 ప్రభాతవార్త:**
సార్వత్రిక ఎన్నికల్లో పీలేరు ఎమ్మెల్యేగా గెలుపొందిన కిషోర్‌కుమార్‌రెడ్డికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పీలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి సాంబశివ,నియోజకవర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని అవినీతి అక్రమాలపై ఎమ్మెల్యే ఉక్కు పాదం మోపాలని కోరారు. శనివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో సీపీఐ నాయకుల సమావేశం నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో చేసిన ప్రజా, రైతాంగ, కార్మిక వ్యతిరేక విధానాలను రాష్ట్ర ప్రజలు ఎండగట్టారని వైసీపీ ప్రభుత్వ హయాంలో అవినీతి, ఇసుక, మాఫియా, భూ మాపియా, మైనింగ్ మాఫియా విపరీతంగా పెరిగిపోయాయని రాష్ట్ర ప్రజలు వైసీపీ ప్రభుత్వాన్ని సార్వత్రిక ఎన్నికల్లో ఘోరంగా ఓడించారని తెలిపారు. నూతనంగా ఏర్పాటైన తెదేపా కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వంపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడకుండా రాష్ట్ర అభివృద్ధికి కషి చేయాలని కోరారు.పట్టణంలో జరుగుతున్న ఫ్లైఓవర్ అండర్ బ్రిడ్జి నిర్మాణం త్వరితగతిన పూర్తిచేసి పట్టణ ప్రజల ట్రాఫిక్ సమస్యకు పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. పట్టణ పరిసర ప్రాంతాల్లో అన్యాక్రాంతమైన ప్రభుత్వ భూములను కాపాడి జగనన్న లేఅవుట్లలో జరిగిన అక్రమాలపై సమగ్ర విచారణ చేపించి అర్హులైన పేదలకు న్యాయం చేయాలని కోరారు. ఇసుక అక్రమ రవాణా అరికట్టి భూగర్భ జలాలు పెంపొందించడానికి అధికారులు కషిచేయాలని కోరారు.


సమావేశంలో మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాంబశివ

## సికిల్ సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన


సికిల్‌సెల్ ఎనీమియా వ్యాధిపై అవగాహన ర్యాలీ

**పీలేరు, జూన్ 22 ప్రభాతవార్త:**
సికిల్ సెల్ అనిమియా సాధారణ రక్తపరీక్షల ద్వారా తెలుసుకునే ఆరోగ్య సమస్యల్లో ఒకటని తలుపుల పీహెచ్‌సీ వైద్యాధికారి చంద్రశేఖర్ నాయక్ అన్నారు. శనివారం కావలిపల్లె అంగన్‌వాడీ సెంటర్‌లో సికిల్ సెల్ ఎనిమియా వ్యాది పై అవగాహన కార్యక్రమం చంద్రశేఖర్ వారి సిబ్బందితో కలిసి నిర్వహించారు. ఈ సందర్బంగా డాక్టర్ మాట్లాడుతూ సికిల్ సెల్ అనిమియా ఒక దీర్ఘకాలిక వ్యాధి అని, లక్షణాలను బట్టి సమయానికి వ్యాధి నిర్దారణ చేసుకుని వైద్యసంరక్షణతో సమస్య లేకుండా రోగి యొక్క జీవన నాణ్యతను ఆందోళన పడకుండా మెరుగుపర్చుకోవచ్చన్నారు.రక్తహీనత, కళ్ల పసుపు రంగులోకి మారడం, ఒళ్లు మరియు కీళ్లనొప్పులు, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, గర్భదారణ సమయం ఇబ్బందులు అలసట తదితర లక్షణాలు ఉంటాయని ఇలాంటి పరిస్థితి నిర్లక్ష్యం చేయకుండా వైద్యులను సంప్రదించాలని డాక్టర్ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఈ కొండయ్య, శ్రీనివాసులు, కుసుమ, భార్గవి, చంద్రకళ, ఆశ అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విదేశీ విద్యకు అంబేద్కర్ పేరును పునరుద్దరణ చేయడం హర్షనీయం

**పీలేరు, జూన్ 22 ప్రభాతవార్త:**


సమావేశంలోమాట్లాడుతున్న మాలమహానాడు నాయకులు

విదేశీ విద్యకు అంబేద్కర్ పేరును ప్రభుత్వం పునరుద్దరణ చేయడంపై పీలేరు మాలమహానాడు నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు పట్టణంలోని మాలమహానాడు మండల సహాయ కార్యదర్శి ఆనంద్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ధరణ్‌కుమార్, రవీంద్రలు సంయుక్తంగా మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారికి కతజ్ఞతలు తెలిపారు. అలాగే పీలేరు ఎమ్మెల్యే కిషోర్‌కుమార్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ విదేశీ విద్యా విధానానికి గత ప్రభుత్వం అంబేద్కర్ పేరు తొలగించడం దురదష్టకరమన్నారు. కొత్తగా ఏర్పడిన తెదేపా ప్రభుత్వం విదేశీ విద్యకు అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధిగా మరలా పునరుద్దరణ కొరకు జీవో విడుదల చేయడం ఆనందంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో నిర్వీర్యమైన ఎస్సీ సంక్షేమ పథకాలను, కార్పోరేషన్, సబ్‌ప్లాన్ నిధులను కొత్తగా ఏర్పడిన తెదేపా ప్రభుత్వం పునరుద్దరణ చేసి ఎస్సీల పురోగతికి కషిచేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి మాలమహానాడు నాయకులు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు నాయకులు తెదేపా ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు తెలిపారు

## టిడిపి రాష్ట్ర అధ్యక్షున్ని కలిసిన సురేంద్రయాదవ్

**కురబలకోట, జూన్ 22 ప్రభాతవార్త :**


పల్లాశ్రీనివాసరావును కలిసిన సురేంద్రయాదవ్

టిడిపి రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుయాదవ్‌ను రాజంపేట పార్లమంటరీ బిసిసెల్ అధ్యక్షులు సురేంద్రయాదవ్ శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్బంగా ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు. ఈ సందర్బంగా సురేంద్రయాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ బలోపేతానికి పల్లా శ్రీనివాసరావు అహర్నిశలు శ్రమించినందుకు బిసి ఎమ్మెల్యేను పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నియమించిన ఘనత సిఎం చంద్రబాబునాయుడుకే దక్కుతుందన్నారు. దీంతో బిసిలకు టిడిపి ఎంత ప్రాధాన్యతకల్పించోదనని తెలిపారు. మరిన్ని ఉన్నత పదవులను అలంకరించాలని ఆయన ఆకాక్షించారు.

## దళితలపై జరుగుతున్న దాడులపై సిఎం స్పందించాలి

**మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :**



రాష్ట్రంలో చెలరేగిన హింసలో ప్రధానంగా దళితులపై జరుగుతున్న దాడులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటి సిఎం పవన్‌కళ్యాన్‌లు స్పందించాలని వీసీకే పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిటిఎం శివప్రసాద్ ఆవేదన చెందారు. టిడిపి ముసుగులో కొన్ని అచారకశక్తులు ఉన్నాదంతనో దళితులపై దాడులకు పాల్పడుతున్నారని తెలిపారు. దళితులపై హింస కొనసాగితే భవిష్యత్తు ఇలాంటి సంఘటనలు జరగకుండా సిఎం, డిప్యూటి సిఎంలు స్పందించాలని తెలిపారు. దళిత నేతలంగా సమావేశమై రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేసేందుకు చర్యలు చేపడుతామని తెలిపారు.

## హెల్పింగ్‌మైండ్‌చే చిన్నారులకు ఉచిత రక్తవర్గీకరణ

**మదనపల్లెక్రైం, జూన్ 22 ప్రభాతవార్త :**
పట్టణంలోని స్థానిక దేవతానగర్‌లోని చైతన్య సర్వీస్ సొసైటిలోని చిన్నారులకు హెల్పింగ్‌మైండ్ సంస్థ ఆధ్వర్యంలో ఉచిత రక్తవర్గీకరణ చేశారు. ఈ సందర్బంగా సంస్థ వ్యవస్థాపకులు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ బ్లడ్‌గ్రూపులను తప్పకుండా తెలుసుకోవాలన్న ఉద్దేశ్యంతోనే చిన్నారులకు రక్తవర్గీకరణ చేయడం జరిగిందన్నారు. చైతన్య సొసైటి ఆశ్రమ అధికారి జివి.ఎస్‌బాబు మాట్లాడుతూ గత 11ఏళ్ళుగా సొసైటికి సేవలు అందిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో చైతన్య సర్వీస్ సొసైటి ఆశ్రమ పౌండర్ ఎంపి.అనందన్, సెక్రటరీ కవితారాణి, ఈడి క్రిష్ణచరణ్, హెల్పింగ్‌మైండ్ బృందం కిరణ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## పౌరసరఫాల గోదాము తనిఖీ

**లక్కిరెడ్డిపల్లె,జూన్ 22,ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని పౌరసరఫాల గోదామును తూనికలు కొలతల శాఖ ఇన్స్పెక్టర్ జయదేవ్ నాగరాజుల వారి సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆహార పౌరసరఫాల శాఖ మంత్రి ఆదేశాల మేరకు గోదాములో ఉన్నటువంటి నిత్యవసర సరుకులు చెక్కర, కందిపప్పు ప్యాకెట్లను తూకాలు వేసి పరిశీలించారు.లబ్దిదారులకు పంపిణీ చేయు చెక్కర మరియు కంది పప్పు నిర్దేశిత పరిమాణం కంటే తక్కువగా ఉన్నట్లయితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం తూకాలు వేసే పరికరాన్ని క్షణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గోదాం ఇన్చార్జి మల్లికార్జున బాబు మరియు సిబ్బంది పాల్గొన్నారు.


నిత్యవసర సరుకులను తూకాలు వేసి చూస్తున్న ఇన్స్పెక్టర్ జయదేవ్

## రాష్ట్రంలో మహిళలకు కొరవడిన రక్షణ

**వేంపల్లె, జూన్ 22, ప్రభాతవార్త :**



రాష్ట్రంలో మహిళలకు రక్షణ కొరవడిందనడానికి ఈపురుపాళెం దుర్ఘటనే నిదర్శనమని రాష్ట్ర కాంగ్రెస్ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. వేంపల్లెలో శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. బాపట్ల జిల్లా చీరాల మండలం ఈపురుపాళెం పంచాయతీ సీతారాంపేటలో 21ఏళ్ల యువతిని కొందరు దుర్మార్గులు మానభంగం చేసి, కర్రలతో కొట్టిచంపి, రైలుపట్టాలపై పడేయడం అమానుషచర్య అని ఆయన అన్నారు. రాష్ట్రం డ్రగ్స్, మద్యం, గంజాయి ఆంధ్రప్రదేశ్‌గా తయారైందన్నారు. వీటి మత్తులో పడి యువకులు అసాంఘిక శక్తులుగా తయారవుతున్నారన్నారు. రాష్ట్ర హోంశాఖమంత్రి సంఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించడం అభినందనీయం అని ఆయన అన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## అడుగడుగునా జగన్‌కు నీరాజనం

**పులివెందుల, జూన్ 22, ప్రభాతవార్త :**



సార్వత్రిక ఎన్నికల అనంతరం మాజీ ముఖ్యమంత్రి, పులివెందుల ఎమ్మెల్యే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సొంత నియోజకవర్గమైన పులివెందులకు మొదటిసారి శనివారం చేరుకున్నారు. విజయవాడ నుండి కడప విమానాశ్రయానికి ప్రత్యేక విమానంలో ఆయన చేరుకున్నారు. అక్కడి నుండి పులివెందులకు రోడ్డుమార్గంలో ఆయన బయలుదేరగా, ఆయన వెంట అభిమానులు దాదాపు 180 వాహనాలతో కాన్వాయ్‌గా తరలివచ్చారు. స్థానిక క్యాంప్ కార్యాలయం నందు తనను కలిసేందుకు వచ్చిన వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలతో ఆయన బిజీబిజీగా గడిపారు. ప్రజలకు మంచి చేశాం.. కానీ ప్రజలు వ్యతిరేక ఫలితాలను ఇచ్చారని, ప్రజల తీర్పును శిరసావహిస్తామని, ఎవరూ అధైర్య పడవద్దని, ఈ ఐదేళ్ల కార్యకర్తలకు తాను అండగా ఉంటానని హామీఇచ్చారు.

## ఉర్దూ మాధ్యమం పుస్తకాలు వెంటనే సరఫరా చేయాలి

**వేంపల్లె, జూన్ 22, ప్రభాతవార్త :**
ఉర్దూ మాధ్యమం పాఠ్యపుస్తకాలు 6వ తరగతి మినహా మిగిలిన విద్యార్థులకు అందలేదని, వెంటనే సరఫరా చేయాలని ఐటా రాష్ట్ర అధ్యక్షులు ఎస్.అబ్దుల్‌రజాక్, జిల్లా అధ్యక్షులు ఎస్.నజీర్‌బాషాలు కోరారు. అలాగే 9వ తరగతి పాఠ్యపుస్తకాలు, ఈ సంవత్సరం పదో తరగతి పాఠ్యపుస్తకాలన్నీ మారిప్పటికీ ప్రథమభాష ఉర్దూకు సంబంధించిన పాత ఉర్దూ పాఠ్యపుస్తకాలనే సరఫరా చేస్తున్నారని, మిగిలిన అన్ని సబ్జెక్టుల పాఠ్యపుస్తకాలను కొత్త తయారు చేశారని, ప్రథమభాష ఉర్దూ పాఠ్యపుస్తకాలను తయారు చేయకుండా ఎందుకు పక్కన పెట్టారో అర్థం కావడం లేదన్నారు. ఈ విషయంలో మానవవనరుల శాఖ మంత్రి నారాలోకేష్ జోక్యం చేసుకుని ప్రథమ భాష ఉర్దూ పాఠ్యపుస్తకాలను కొత్తగా తయారు చేయించాలని వారు కోరారు.

## పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**వేంపల్లె, జూన్ 22, ప్రభాతవార్త :**
పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు మొక్కలు నాటాలని వేంపల్లె తహసీల్దారు వెంకటేష్‌నాయక్, ఆర్య వైశ్య సంగం అధ్యక్షుడు రాయవరం సురేంద్ర, తలిశెట్టి శేషమ్మ జడ్పీ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నారాయణమ్మలు పేర్కొన్నారు. వేంపల్లె అవోపా, అవోపా మహిళావిభాగ్ సంయుక్త ఆధ్వర్యంలో వేంపల్లెలోని తహసీల్దారు కార్యాలయం వద్ద, తలిశెట్టి శేషమ్మ జడ్పీ బాలికల పాఠశాల ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అవోపా అధ్యక్షుడు బైరిశెట్టి వెంకటసునీల్ కుమార్, అవోపా మహిళా విభాగ్ అధ్యక్షురాలు పచ్చిపులుసు ప్రవీణాకిశోర్ పాల్గొన్నారు.

## గురుకులాల్లో మిగులుసీట్లకు దరఖాస్తులు

**తొండూరు, జూన్ 22, ప్రభాతవార్త :**
ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల విద్యాలయాల్లో మిగులుసీట్లకు దరఖాస్తులు చేసుకోవాలని తొండూరు సాంఘిక సంక్షేమ గు రుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి తెలిపారు. ఆమె మాట్లాడుతూ 6వ తరగతి నుండి 9వ తరగతి వరకు మిగిలిన సీట్లకు ఈనెల 25న పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు ఏ పాఠశాలలో అయితే దరఖాస్తు చేసుకున్నారో అదే పాఠశాలలో పరీక్షకు హాజరు కావాలన్నారు. పరీక్షకు హా జరయ్యే విద్యార్థులు ఆధార్ జిరాక్సు తప్పనిసరిగా తెచ్చుకోవాలని తెలిపారు.

## 24న మండల సర్వసభ్య సమావేశం

**లక్కిరెడ్డిపల్లె, జూన్ 22, ప్రభాతవార్త:**
24వ తేదీన మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్నట్లు ఏవో గురు ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హాజరవుతున్న ట్రైం తెలిపారు. ఎంపీపీ జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు ప్రజాప్రతినిధులు హాజరవ్వాలన్నారు.

## మద్యం మత్తులో భార్యను హతమార్చిన భర్త

**కురబలకోట, జూన్ 22 ప్రభాతవార్త :**


మృతురాలు రమణమ్మ

మద్యం మత్తులో భార్యను భర్త హతమార్చిన సంఘటన కురబలకోట మండలంలో శుక్రవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. పిచ్చలవాండ్లపల్లె గ్రామం లక్కసముద్రంలోని మేకలవాండ్లపల్లెకు చెందిన లక్ష్మిరెడ్డి ప్రతిరోజూ మద్యం సేవించి ఇంటికి వచ్చి భార్య రమణమ్మతో గొడవ పడేవాడు. శుక్రవారం పూటుగా మద్యం సేవించిన లక్ష్మిరెడ్డి రోజూవలే ఇంటిముందున్న కోళ్ళు మూడు చనిపోవడం గమనించి భార్యతో గొడవ పడ్డాడు. ఈ నేపథ్యంలో అర్ధరాత్రి 12గంటల సమయంలో ఇంటిలోనే కొడవలితో శరీరంపై విచక్షణాతహితంగా నరికడంతో రమణమ్మ(45) రక్తపు మడుగులో పడింది. ఆమెను ఎలాగైనా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయాలని బట్టలు తీసి దుప్పటి కప్పుకొని తరలించేందుకు పక్క గదిలో నిద్రిస్తున్న మృతురాలి మామను నిద్రలేపాడు. అప్పటికే మృతి చెంది ఉండడాన్ని గమనించిన ఆయన పోలీసులకు సమాచారం అందించారు. మదనపల్లె రూరల్ సిఐ సద్గురుడు, ముదివేడు ఎస్ఐ మల్లికార్జునరెడ్డిలు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి సోదరుడు మధూకర్‌రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. నిందితుడు లక్ష్మిరెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. శనివారం ఉదయం క్లూస్ టీమ్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి ఆదారాలు సేకరించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లె జిల్లా ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## ఆర్టీసి డిపోలో గేట్ సమావేశం

**మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :**



మదనపల్లె ఆర్టీసి డిపోలో గేట్ సమావేశం నిర్వహించినట్లు డిపో మేనేజర్ తెలిపారు. డిపో ఓఆర్71శాతం రీజియన్‌లో మొదటిస్థానం, ఈపికే 3న8.49 రెండవస్థానం, కేఎంపిఎల్ 5.38తో రీజియన్ నందు రెండవస్థానం వచ్చినందున డిపో సిబ్బంది అందరికి అభినందనలు తెలిపారు. ఇదే విధంగా సిబ్బంది కష్టపడి పనిచేసి డిపోను అన్ని విధాల మొదల స్థానంలో నిలపాలని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్, సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి ఇన్‌చార్జ్‌ను కలిసిన మున్సిపల్ కమీషనర్

**మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :**



తంబళ్లపల్లె నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌చార్జ్ జయచంద్రారెడ్డిని బి.కొత్తకోట మున్సిపల్ కమీషనర్ బిఆర్.మనోహర్ మర్యాదపూర్వకంగా కలిశారు. తంబళ్ళపల్లె నియోకవర్గం బి.కొత్తకోట మండలంలోని మున్సిపల్ కమీషనర్ బిఆర్.మనోహర్ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ దాసరిపల్లె జయచంద్రారెడ్డిని తన కార్యాలయంలో పుష్పగుచ్చం అందజేశారు. కొత్తకోట మున్సిపాలిటి సమస్యలపై చర్చించారు. జయచంద్రారెడ్డితో మాట్లాడుతూ ప్రభుత్వ సహకారంతో మున్సిపాలిటి అభివృద్ధి జరిగేలా చూడాలని ఆయన కోరారు.

## టమోటా తొటల్లో చోరీలు జోరు

**నిమ్మనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :**
నిమ్మనపల్లె మండలం పంచాయితీలోని నిమ్మనపల్లె, చెరువుముందర ఉప్పరపల్లెకు చెందిన రైతులు శ్రీపతి,రత్నాల తోటలో పలువురు టమోటా తోటల్లో శనివారం రాత్రి టమోటాలు చోరీలు జరిగాయి. రాత్రి సమయంలో ఒకొక్కరి తోటలో 50క్రేట్లు వరకు టమోటాలు తీసుకొని ఆటోల్లో తీసుకొని వెలుతున్నట్లు రైతులు వాపోతున్నారు. రాత్రిపూట కాపలా ఉండాలంటే మండలంలో పాముల బెడద ఎక్కువైనట్లు రైతులు తెలిపారు. ప్రస్తుతం టమోటా ధరలు రూ.2వేలకు చేరడంతో టమోటా కాయల చోరీ జరుగుతోంది.



## స్పీకర్ అయ్యన్నను కలిసిన మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా

**కడప కార్పొరేషన్, జూన్ 22, ప్రభాతవార్త:**



ఏపీ శాసనసభ స్పీకర్‌గా ఎన్నికైన మాజీ మంత్రి, సీనియర్ ఎమ్మెల్యే చింతకాయల అయ్యన్న పాత్రుడును కడప మాజీ డిప్యూటీ మేయర్ ఆరీఫుల్లా మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసి కట్టుగా పని చేసినందుకే ఏపీలో టీడీపీ ఘన విజయం సాధించిందని స్పీకర్ అయ్యన్న పాత్రుడు పేర్కొన్నారు ఈ సందర్బంగా ఆరీఫుల్లా మాట్లాడుతూ తెదేపా ఆవిర్భావం నుంచి రాజకీయాల్లోకి వచ్చిన అయ్యన్న పాత్రుడు ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఐదు సార్లు రాష్ట్ర మంత్రిగా, ఒక సారి పార్లమెంటు సభ్యునిగా రాష్ట్రంలో ఉన్నారని తెలిపారు. ఆయన అనుభవం సమర్థత చూసి కష్టకాలంలో ఉన్న ఏపీ అభివృద్ధి చెందాలంటే స్పీకర్ పదవి ఎంతో పవిత్రమైందిగా భావించిన రాష్ట్ర సీఎం నారా చంద్రబాబునాయుడు ఆయనకు అవకాశం కల్పించారన్నారు. స్పీకర్ పదవికే అయ్యన్న పాత్రుడు వన్నె తెస్తారని ఆయన తెలిపారు. స్పీకరును కలిసిన వారిలో ఆరీఫుల్లాతో పాటు స్థానిక ఖురేషి సంక్షేమ సంఘం కార్యకర్తలు ఉన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

**తొండూరు, జూన్ 22, ప్రభాతవార్త :**
ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ ధ్యేయమని తహసీల్దారు జిలాని అన్నారు. శనివారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రతి సోమవారం మండల రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దారు అధ్యక్షతన ప్రజా సమస్యల పరి ష్కారం కోసం వినతులు స్వీకరించి సత్వర పరిష్కారం చూపబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

**CHANGE OF NAME**
బొల్లె వకులాదేవి(కొత్తపేరు) బొల్లె శివశ్రావణి(పాత పేరు) తండ్రి పేరు మనీబొల్లె అడ్రస్సు డోర్ నెంబర్ 1/129, మాచుపల్లి, సిద్దవటం, వైఎస్ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-516002. బొల్లె వకులాదేవిగా పేరు మార్చుకోబడినది. గమనించగలరు

# కేయస్ఆర్ఎం కళాశాల 7వ స్నాతకోత్సవం






**కడప, జూన్ 22 ప్రభాతవార్త:** నగరంలోని కేయస్ఆర్ఎం ఇంజనీరింగ్ కళాశాలలో బీటెక్ 2020-2024 బ్యాచ్‌కు నందు వివిధ బ్రాంచీలలో విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు 7వ స్నాతకోత్సవాన్ని కళాశాల కేఓఆర్ ఆడిటోరియం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ జీవీఆర్ శ్రీనివాసరావు, వైస్ ఛాన్సులర్ ఆఫ్ జేఎన్‌టీయూ అనంతపురం ద్వారా పట్టభద్రులైన విద్యార్థులకు బ్రాంచిల వారిగా పట్టాలను అందించడంతో పాటు ప్రశంసాపత్రాలను అందించారు. ప్రొఫెసర్ జీవీఆర్ శ్రీనివాసరావ్ మాట్లాడుతూ మీ జీవితంలో తదుపరి అధ్యాయాన్ని ప్రారంభించడానికి పట్టభద్రత అనేది అపరిమిత అవకాశాలకు, అసీమిత సాధ్యతలకు ప్రారంభం అని అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కందుల చంద్ర ఓబుల్‌రెడ్డి మాట్లాడుతూ జీవిత ప్రయాణానికి, రేపటి ప్రపంచానికి ఆవిష్కరణలకు రాయబారులుగా, నాయకులుగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనివర్శిటీ నామినీ ప్రొఫెసర్ బి. దుర్గా ప్రసాద్, కళాశాల కరెస్పాండెంట్, సెక్రటరీ, ట్రెజరర్ శ్రీమతి కందుల రాజేశ్వరమ్మ, ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్ఎస్ మూర్తి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ టీ.ఎన్. ప్రసాద్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజరు ప్రేమ్‌కుమార్, వివిధ విభాగాధిపతులు, డీన్‌ల, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ పి.శ్రీనివాస్, సిబ్బంది, కళాశాల బోధన, భోధనేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మినికి వెంకటరమణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

**రామసముద్రం, జూన్ 22 ప్రభాతవార్త :**



మండలంలోని మినికి గ్రామంలో వెలసిన శ్రీకళ్యాణ వెంకటరమణ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుంచి ప్రారంభం కానున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీధర్ బట్టర్ తెలిపారు. మినికిలో వెలసిన అతిపురాతనమైన వెంకటరమణస్వామికి ఆదివారం నుంచి ఈ బ్రహ్మోత్సవాలు జరపనున్నట్లు తెలిపారు. 24న హోమం, మంగళహారతి, రాత్రి కళ్యాణోత్సవం, 25న ఉట్లోత్సవం, అన్నదానం, 26న దీపోత్సవం, పుష్పపల్లకి, 27న వసంతోత్సవం, చక్రస్నానం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## వీరాంజనేయస్వామి ఆలయంలో పౌర్ణమి పూజలు



**రామసముద్రం, జూన్ 22 ప్రభాతవార్త :** మండలంలోని ప్రముఖ వీరాంజనేయస్వామి ఆలయంలో పౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఆలయాల్లో చలువ పందిల్లు, మామిడి తోరణాలు, పలు రకాల పుష్పాలతో ఆలయ ప్రాంగణమంతా అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారిని భక్తాదులకు దర్శింప చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారుల, నిర్వాహకులు, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

## కొటాలలో శ్రీసల్లాపురమ్మ అమ్మవారి జాతర ప్రారంభం



**కలికిరి, జూన్ 22, ప్రభాతవార్త:** మండలంలోని పత్తేగడ పంచాయతీ కొట్టాల గ్రామంలో గ్రామ దేవతగా వెలసిన శ్రీ సల్లాపురమ్మ అమ్మవారి జాతరను గ్రామ పెద్దలు రాజంపేట పార్లమెంటు టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, ఆలయ ధర్మకర్త, వాసనూరి చల్లయ్యలు జాతరను ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతర పులకాబిషేకంతో ప్రారంభమైంది. ఈ సందర్బంగా అమ్మవారిని ప్రత్యేక అలంకరణ చేసి పుష్పపల్లకిలో కొట్టాల గ్రామం నుంచి ముర్రేవాండ్లపల్లె గ్రామానికి చెక్కభజనలు, మంగళవాయిద్యాల మధ్య అమ్మవారిని పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు అమ్మవారికి పూజలు నిర్వహించారు. ముర్రేవాండ్లపల్లె గ్రామం నుంచి శ్రీసల్లాపురమ్మ అమ్మవారి పుట్టినిల్లు అయిన మర్రికుంటపల్లె పంచాయతీ నడింపల్లె గ్రామానికి తీసుకొని వచ్చారు. అమ్మవారిని అక్కడ ఉంచి ఈనెల 26న అమ్మవారిని తమ పుట్టినింటి నుంచి కొట్టాల గ్రామంలోని ఆలయానికి తీసుకొస్తారు. ఈ సాంప్రదాయం గత కొన్నేళ్లుగా కొనసాగుతూ వస్తోంది. ఈనెల 26న అమ్మవారికి కొట్టాల గ్రామంలో సిల్లు బోనాలు చాందినీ బండ్లతో భక్తులు మొక్కులు చెల్లిస్తారు. ఈ జాతరకు ఉమ్మడి చిత్తూరు జిల్లా నుంచి అధిక సంఖ్యలో భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుంటారు. ఆలయ ధర్మకర్తలు, గ్రామ పెద్దలు భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆలయం వద్ద ప్రత్యేక చర్యలు చేపట్టారు. గత కొద్ది సంవత్సరాలుగా పత్తేగడ మాజీ సర్పంచ్ కీ.శే.రెడ్డినాగయ్య ఆధ్వర్యంలో జాతర అంగరంగ వైభవంగా జరిగేది. ప్రస్తుతం ఆయన కుమారులు వాసనూరి చంద్రశేఖర్, వాసనూరి శివశంకర్, ఆలయ ధర్మకర్త చల్లయ్య, గ్రామస్థులు హేమాంబర్‌లు అమ్మవారి జాతరను జరిపిస్తున్నారు. ఈ సందర్భంగా వాసనూరి చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ గ్రామ దేవత అయిన శ్రీసల్లాపురమ్మ కృపతో తమ గ్రామంలోని ప్రజలు ఎంతో సుఖ సంతోషాలతో ఉంటున్నామని ఈ జాతర జరిపించడం పూర్వజన్మ సుకృతమన్నారు.

## దోచుకుంటున్న ల్యాబ్ టెక్నీషియన్లు

**రైల్వేకోడూరు, జూన్ 22, ప్రభాతవార్త:** రైల్వేకోడూరు పట్టణంలో ఉన్న ల్యాబ్ టెక్నీషియన్లు యదేచ్చగా రోగుల వద్ద జలగల్లాగా పిండి చేస్తున్నారని స్థానికులు పిలుపునిస్తున్నారు. ముఖ్యంగా ప్రతి ఆసుపత్రి నందు ల్యాబులు రక్త పరీక్ష లేనిదే మందులను రాయలేక ఉన్నారు.అయితే అదే కోవలో ప్రతి ఆసుపత్రి నందు ఒక్కొక్క రక్త పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేసి రోగుల వద్ద విపరీతంగా దండుకుంటున్నారు.అదే విధంగా ఆ టెక్నీషియన్లు విద్యా అర్హత కలిగి ఉన్నారు లేదా అన్న పరిస్థితులు కూడా అన్ని ప్రాంతాలలో రోగులు అనుమానాలను రేకిపిసునతన్నారు. ముఖ్యంగా అత్యంత విలువైన రక్త పరీక్షలను కొంత మంది నకిలీ సంబంధిత పత్రాలతో పరీ క్షలు నిర్వహిస్తున్నారని కూడా అంటున్నారు.ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగుల వద్ద విప రీతమైన లాభాలను టెక్నీషియన్లు గుంజుకుంటున్నారు.ఈ విషయంలో విచారణ చేపట్టి ఏ ఒక్క అధికారి కూడా ఎక్కడ కనిపించడం లేదు.ముఖ్యంగా మలేరియా,టైఫాయిడ్,కొలెస్ట్రాల్ తో పాటు పలు రకాల వ్యా ధులను నిర్దేశించి ఒక రకంగా పరీక్షలు మరో పలు రకాల రక్త పరీక్షలకు వందలాది రూపాయలు కూడా దండుకుంటున్నారు. దీనిపై గ్రామీణ ప్రాంత ప్రజలు ఆసుపత్రికి అయ్యే ఖర్చు ల్యాబ్ టెక్నీషియన్లు మొ త్తం ఇచ్చేసి మరో మారు ఆసుపత్రికి వచ్చే పరిస్థితులు కోల్లలుగా జరిగాయని గ్రామీణ ప్రాంత ప్రజలు ఆ రోపిస్తున్నారు. ముఖ్యంగా కోడూరు పట్టణంలో ఉన్న ఆరోగ్య తనిఖీ అధికారులు చొరవ చూపి నిర్ణీత రేట్లను అమలయ్యే విధంగా చర్యలు చేపట్టాలని కోడూరు ప్రాంత ప్రజలు కోరుకుంటున్నారు.

### రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ

# సేవకులుగా పనిచేయాలి

ప్రతి పథకాన్ని రైతుల ముంగిటకు తీసుకొని వెళ్లి ప్రతి రైతు లబ్ది పొందేలా పనిచేయాలని సిబ్బందికి సూచించిన వ్యవసాయ అధికారి

**ముద్దనూరు, జూన్ 22, ప్రభాతవార్త:** ముద్దనూరు మండలంలోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆర్బీకే సిబ్బందితో శనివారం నాడు వేరుశనగ విత్తన పంపిణీ మరియు పప్పు ధాన్యాల విత్తనాల రిజిస్ట్రేషన్ కొరకు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి సమావేశాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ సంధర్భంగా వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకటకృష్ణారెడ్డి మాట్లాడుతూ వేరుశెనగ విత్తనాల కొరకు రిజిస్ట్రేషన్ చేసుకొని డబ్బులు చెల్లించిన రైతులకు సోమవారం నుండి వేరుశనగా కాయలను పంపిణీ చేయాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఖరీఫ్‌లో సాగు చేసే పప్పు దినుసుల పంటలు అయిన కంది, మినుము, పెసర విత్తనాలను ప్రభుత్వం 30శాతం రాయితీపైన రైతులకి అందించేందఉకు విధి విధానాలు ఉన్నతాధికారుల నుండి సంబంధించిన ఉత్తర్వులు వచ్చాయని తెలిపారు. కావున ఆర్బీకే సిబ్బందికి ఆయా గ్రామాల్లో పప్పు దినుసులు సాగు చేసే రైతులను గుర్తించి అటువంటి వారికి 30శాతం రాయితీపైన అందించేందుకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలని కోరారు. అలాగే రైతుల పొలాల్లో మట్టి నమూనాలు సేకరించి ప్రయోగ శాలకు పంపాలని కోరారు. మండలానికి 560మట్టి నమూనాలు సేకరించాలని ఉన్నతాధికారులకు ఆదేశాలు ఇచ్చి ఉన్నారని తెలిపారు. ఆర్బికే సిబ్బంది ధృడ సంకల్పంతో నమూనాలు సేకరించాలని తెలిపారు. మట్టి నమూనాల ప్రాముఖ్యత మరియు వాటి ప్రధాన్యత గురించి రైతులకు వివరించాలని కోరారు. ప్రతి పథకాన్ని రైతుల ముంగిటకు తీసుకెళ్లే విధముగా అంకితబావంతో సిబ్బంది పనిచేయాలని సూచించారు. రైతులకు నిత్యం అందుబాటులో ఉంటూ సేవకులుగా పనిచేసి మంచి అధికారులుగా గుర్తింపు పొందాలని కోరారు. తదుపరి రైతు భరోసా మాస పత్రిక పుస్తకాలను ఆర్బీకే సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్బికే సిబ్బంది పాల్గొన్నారు.



## డయేరియా నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలి

**పులివెందుల రూరల్, జూన్ 22, ప్రభాతవార్త :** ప్రభుత్వ ఆదేశాల మేరకు డయేరియా నిర్మూలనకు సమిష్టిగా కృషి చేయాలని మున్సిపల్ కమీషనరు రమణారెడ్డి ఆదేశించారు. పులివెందుల కార్యాలయంలో శనివారం సిబ్బందితో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలు, మరుగుదొడ్లు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, తదితర ప్రాంతాల్లో మరుగుదొడ్లను పరిశుభ్రంగా ఉంచేలా అవగాహన కల్పించాలని తెలిపారు. ఆహారం తినేటప్పుడు చేతులు శుభ్రం చేసుకోవాలని తెలిపారు. దోమల నివారణకు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైడే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.



## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవు

**సిద్ధవటం, జూన్ 22, ప్రభాతవార్త:**



మండలంలోని పెన్నానది పరివాహక ప్రాంతాల నుంచి ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని తహసీల్దార్ మురాషావలి హెచ్చరించారు. మండల కేంద్రమైన సిద్ధవటం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడుతూ పెన్నానది పరీవాహక ప్రాంతాల నుంచి జోరుగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నట్లు తమకు ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. జిల్లా కలెక్టర్, ఆర్డీఓ వద్ద నుంచి తమకు ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టమైన ఆదేశాలు వచ్చాయన్నారు. దీనిపై గ్రామ సచివాలయాల్లో ఉన్నతాధికారుల ఆదేశాల ప్రకారం ఒక కమిటి వేస్తున్నామని, పెన్నానదిలో ఎక్కడెక్కడ ఇసుక నిల్వలు ఉండేదని కమిటి నిర్ధారిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు, జిల్లా కలెక్టర్ ఆదేశాలు వచ్చేంత వరకు పెన్నానదిలో ఎక్కడా కూడ ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

## చల్లా రాజగోపాల్ ఆధ్వర్యంలో అన్నదానం

**ప్రొద్దుటూరు, జూన్ 22, ప్రభాతవార్త:** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ కృష్ణాలయ యాదవ సేవా సమితి అధ్యక్షులు టిడిపి బీసీ నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం పాత బస్టాండ్ ఆవరణతో పాటు పౌర్ణమి కావడంతో స్థానిక టూటౌన్ పోలీస్‌స్టేషన్ సమీపంలో ఉన్న చిన్నమ్మ తల్లి, పెద్దమ్మ తల్లి దేవాలయం దగ్గర అన్నదాన కార్యక్రమం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమం ద్వారా నిరాశ్రయులకు, పాదాచారులకు, ప్రజలకు, ప్రయాణీకులకు ఎంతో ఉపయోగకరంగా ఉండటంతో ఈ అన్నదాన కార్యక్రమాలు ప్రజాదరణ పొందుతున్నాయి అనడంలో సందేహం లేదు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ వారి ఆత్మ సంతృప్తిని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చల్లా రాజగోపాల్ మరిన్ని సేవా కార్యక్రమాల ద్వారా ప్రజాభిమానం పొందేలా భగవంతుడు శక్తిసామర్థ్యాలు కలిగించాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస యాదవ్, సీతంపల్లి రమణ, జయచంద్ర, నల్లం రవిశంకర్ ప్రసాద్, శివ, యేసునాధ రెడ్డి, ఈశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## సేవా తత్పరుడు మోరే లక్ష్మణరావుకు సన్మానం



**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 22, ప్రభాతవార్త:** దివంగత గాజులపల్లె పెద్ద సుబ్బయ్య మరియు పెద్ద సుబ్బమ్మ సేవాసంస్థ 14వ వార్శికోత్సవం సంధర్భంగా శనివారం స్థానిక గీతాశ్రమం వీధిలోని పద్మశాలీయ కళ్యాణమండపంలో నిర్వహించిన కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ ఫౌండర్ మోరె లక్ష్మన్‌రావు మాట్లాడుతూ మానవసేవయే మాధవ సేవలో దివంగత గాజులపల్లె సుబ్బయ్య మరియు పెద్ద సుబ్బమ్మ సేవాసంస్థ 14సంవత్సరాలు పూర్తి చేసిన సంధర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఉచిత త్రాగునీరు అందించడం, 1వ తేదిన అంధులకు 200పెన్షన్ ఇవ్వడం, ప్రతి సంవత్సరం 10వ తరగతి విద్యార్థులకు ప్రధమ మరియు ద్వితీయ స్థానాలు సాధించిన వారికి నగదు బహుమానం ఇచ్చి ప్రోత్సహించడం ఇలా ఎన్నో వారి సేవా కార్యక్రమాల గుర్చి కొనిఆడారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రఘునాధరెడ్డి పాల్గొన్నారు.

## బొప్పాయి అలంకరణలో వరాల ఆంజనేయస్వామి



**మదనపల్లె, జూన్ 22 ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీ వరాల ఆంజనేయస్వామికి పౌర్ణమి సందర్భంగా బొప్పాయి పండ్లు అలంకరణ చేశారు. ఈ సందర్భంగా స్వామిని భక్తులు దర్శించుకొని తీర్థ ప్రసాదాలు తీసుకొన్నారు. ఉత్సవ మూర్తికి వెన్న అలంకరణలో నిర్వహించారు. ప్రతి నెలలో పౌర్ణమి సందర్భంగా వివిధ రకాల అలంకరణలో స్వామికి అలంకరించి భక్తులకు ప్రత్యేక దర్శనం కల్పించనున్నారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## ఆదర్శ పాఠశాలలో 7, 8, 9 సీట్ల కొరకు దరఖాస్తులు చేసుకోండి

**రామాపురం, జూన్ 22, ప్రభాతవార్త:** మండలంలోని ఆదర్శ పాఠశాలలో 7, 8, 9 తరగతులలో ఒక్కొక్క సీటు చొప్పున 3 సీట్లు మిగిలి ఉన్నాయని వాటి భర్తీ కోసం ఈనెల 24న అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ శ్యామలా దేవి తెలిపారు. 24న దరఖాస్తులు స్వీకరించి 26న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని అందులో మెరిట్ విధానంలో ఎంపిక చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

## ఘనంగా అవధూత నారాయణ స్వామి 75వ వార్షికోత్సవం

**రామాపురం, జూన్ 22, ప్రభాతవార్త:**



మండలంలోని సుద్దమల్ల పంచాయతీ ఓబుల్‌రెడ్డిగారిపల్లిలో వెలసిన శ్రీ అవధూత నారాయణ స్వామి 75వ ఆరాధన మహోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి అభిషేకం మహా గణపతి స్వస్తి పుణ్య వాచనం, మండపారాధన పూజ, రుద్రాభిషేకం, మహా మంగళహారతి, తీర్థ ప్రసాదాలు, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయంలో ఉదయం నుంచే మహిళలు ప్రజలు పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం జరిగింది. సాయంత్రం లక్కిరెడ్డిపల్లెకు చెందిన శివ సాగర్ కోలాటం, భజన కార్యక్రమాలు జరిపారు. ఈ ఆరాధన ఉత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి




**కడప వైద్యవిభాగం, జూన్ 22, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్న సంఘ సేవకుడు సయ్యద్ సలావుద్దీన్‌కు అధిష్టానం పీసీసీ ఉపాధ్యక్ష పదవి ఇచ్చి సముచిత స్థానం కల్పించాలని అభిమానులు కోరుతున్నారు. కడప అసెంబ్లీ స్థానానికి బరిలో ఉండి అధిష్టానం ఆదేశాల మేరకు తప్పుకొని కడప ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపు కోసం ఎంతో కృషి చేశారు. కడప సెగ్మెంట్‌లో ఎంపీకి, ఎమ్మెల్యేకు గౌరవ ప్రదమైన ఓట్లు లభించాయంటే అందుకు సలావుద్దీన్ సేవలే కారణమని చెప్పడంలో అతిశయోక్తి కాదు. అధిష్టానం ఆదేశాలను ఎంతో వినయ విదేయలతో శిరసావహించే సయ్యద్ సలావుద్దీన్ తన సొంత నిధులతో కరపత్రాలు, వాహన ప్రచారం నిర్వహించి కడప ప్రజల హృదయంలో కాంగ్రెస్ పార్టీ పట్ల సానుభూతి పెరిగేలా చేశారు. పార్టీ నిర్వహించే ప్రతి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొంటున్న సయ్యద్ సలావుద్దీన్ సేవలను రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల గుర్తించి రాష్ట్ర ఉపాధ్యక్ష పదవితో పాటు సత్కరించాలని కడప ప్రజలు, పార్టీ అభిమానులు కోరుతున్నారు.

### రతనాల వెంకటేశ్వర స్వామి ఆలయంలో

# లలితాదేవికి కుంకుమార్చన

**ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 22, ప్రభాతవార్త:** స్థానిక పాతమార్కెట్‌లో ఉన్న అత్యంత అరుదైన శ్రీ లలితాదేవి, రతనాల వెంకటేశ్వర స్వామి(అన్నా చెల్లెలు) ఆలయంలో శనివారం పౌర్ణమి సంధర్భంగా మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. శనివారం సంధర్భంగా పౌర్ణమి కలిసి రావడంతో ప్రాత:కాలం నుండే ఆలయ మైల విరాట్టుకులైన రతనాల వెంకటేశ్వర స్వామి, లలితాదేవికి విశేశ గోక్షిర,పంచామృత అభిషేకాలు, పుష్పాలంకరణ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం మహిళలచే సామూహిక కుంకుమార్చన నిర్వహించారు.

